ARK MEDIA
SUBSCRIBE

TS 24 0026809

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం | ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి | జాతీయ తెలుగు దినపత్రిక

www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 271 | శుక్రవారం, అక్టోబర్ 23, 2026 | పేజీలు : 04 | వెల రూ. 2.00/

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 94932 72754

# బీసీ కులగణనలో తప్పులుంటే సరిచేస్తాం..

**సీఎం రేవంత్ కీలక ప్రకటన**
**వివరాలు నమోదు కానివారు ప్రభుత్వానికి తెలియజేయాలని సూచన**
**వచ్చే కేబినెట్‌లో కులగణన లెక్కలపై చర్చ**
**ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చే అంశాన్ని పరిశీలిస్తామని హామీ**
**ముదిరాజ్ నాయకులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ**
**పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాల ఏర్పాటుకు హామీ**



హైదరాబాద్, నేటి ప్రభాత దర్శిని

బీసీ కులగణనలో తమ వివరాలు నమోదు కాలేదని భావించే వారు ముందుకొస్తే లెక్కలను సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అవసరమైతే బీసీ జనాభా లెక్కలను సవరించి, జాబితాలోకి రాని వారిని చేర్చుతామని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. వందేళ్లలో ఎవరూ చేయని సాహసం తమ ప్రభుత్వం చేసిందని, ఏడాదిలోనే కులగణన పూర్తి చేసి తొలిసారిగా బీసీల జనాభా లెక్కలను తేల్చామని అన్నారు. ఏ కులం వారైనా తమ జనాభా తక్కువగా నమోదైందని భావిస్తే సంబంధిత వివరాలు అందించాలని సూచించారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి లెక్కలను మరింత పక్కాగా చేస్తామని వెల్లడించారు. తనకు అవకాశం ఉంటే తన కుర్చీ చుట్టూ బలహీనవర్గాలను కూర్చోబెట్టుకోవాలన్నదే తన ఆలోచన అని రేవంత్ రెడ్డి అన్నారు. ముదిరాజ్‌లను ప్రస్తుతం బీసీ–డీ జాబితా నుంచి బీసీ–ఏలోకి మార్చాలన్న డిమాండ్‌పైనా సీఎం స్పందించారు. ఈ అంశంపై ముదిరాజ్ నాయకులు న్యాయ నిపుణులను సంప్రదించి, ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గంగపుత్రుల్లో ఉన్న అపోహలను కూడా తెలుసుకోవాలని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన పలువురికి పదవులు కల్పించామని, మిగిలిన నాయకులకు కూడా త్వరలో అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు. తన పనితీరుపై మాట్లాడుతూ పరోక్షంగా గత సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. తనకు ఇంకా వయసు, ఓపిక ఉన్నాయని, తాను ఫామ్‌హౌస్‌లో పడుకునే రకాన్ని కాదని వ్యాఖ్యానించారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. పండుగ సాయన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను ట్యాంక్‌బండ్ సమీపంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. బలహీనవర్గాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# తెలంగాణలో దసరా ధూమ్ ధామ్..

**నాలుగు రోజుల్లో రూ.755 కోట్ల మద్యం విక్రయాలు**
**దసరా పండుగకు రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు**
**పండుగ ముందురోజు ఒక్కరోజే రూ.303 కోట్ల అమ్మకాలు**
**గతేడాది దసరా సీజన్‌ను మించిపోయిన విక్రయాలు**
**బీర్ల అమ్మకాలదే పైచేయిగా నమోదు**

హైదరాబాద్, నేటి ప్రభాత దర్శిని



దసరా పండుగ తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. ఈసారి మద్యం అమ్మకాలు గత రికార్డులన్నింటినీ బద్దలు కొట్టాయి. పండుగకు ముందు కేవలం నాలుగు పనిదినాల్లోనే రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా రూ.755.14 కోట్ల విలువైన మద్యం అమ్ముడై, సరికొత్త రికార్డు సృష్టించింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.698 కోట్ల విక్రయాలను ఈసారి అమ్మకాలు అధిగమించాయి. పండుగ సీజన్‌లో మద్యం అమ్మకాలు పెరగడం సాధారణమే అయినా, ఈసారి విక్రయాలు అంచనాలను మించిపోయాయి. ముఖ్యంగా పండుగకు ముందురోజైన అక్టోబర్ 19న ఒక్కరోజే రూ.303.40 కోట్ల విలువైన మద్యం అమ్ముడుపోవడం గమనార్హం. దసరా ముందు విక్రయాలను పరిశీలిస్తే, అక్టోబర్ 14న రూ.102.17 కోట్లు, 16న రూ.126.32 కోట్లు, 17న రూ.223.25 కోట్ల మద్యం అమ్ముడైంది. 15, 18 తేదీల్లో డిపోలకు సెలవు కావడంతో ఆ రెండు రోజులు మినహాయించి ఈ గణాంకాలు నమోదయ్యాయి. విక్రయాల సరళిని చూస్తే ఎప్పటిలాగే బీర్ల హవా కొనసాగింది. ఈ నాలుగు రోజుల్లో మొత్తం 10.44 లక్షల కేసుల బీర్లు అమ్ముడవగా, 6.83 లక్షల కేసుల హార్డ్ లిక్కర్ విక్రయాలు జరిగాయి. ఈ అమ్మకాలతో అక్టోబర్ 19 నాటికే ఈ నెలలో మొత్తం మద్యం విక్రయాల విలువ రూ.2,055 కోట్లకు చేరుకుంది. దసరా సీజన్ కావడంతో నెల చివరి నాటికి విక్రయాలు మరింత పెరిగే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలోని 17 డిపోల ద్వారా 2,620 వైన్‌షాపులు, 1,113 బార్ అండ్ రెస్టారెంట్లతో పాటు ఇతర క్లబ్బులు, పబ్బులకు మద్యం సరఫరా అవుతోంది.

# హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు

**పంతంగి వద్ద నెమ్మదిగా కదులుతున్న వాహనాలు**
**దసరా సెలవులు ముగియడంతో పంతంగి టోల్‌ప్లాజా వద్ద భారీ రద్దీ**
**హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో వాహనాలతో కిక్కిరిసిన టోల్‌గేట్**
**స్కూళ్లు, కాలేజీలు తిరిగి ప్రారంభం కావడంతో ఒక్కసారిగా పెరిగిన రద్దీ**
**12 టోల్ బూతులు తెరిచి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న అధికారులు**
**చిట్యాల, చౌటుప్పల్ వద్ద నిర్మాణ పనులు కూడా ట్రాఫిక్‌కు కారణంగా గుర్తింపు**

హైదరాబాద్, నేటి ప్రభాత దర్శిని



దసరా పండుగ సెలవులు ముగియడంతో నగరవాసులు తిరుగు ప్రయాణం పట్టారు. దీంతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసిపోయింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద బుధవారం మధ్యాహ్నం నుంచి వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. పండుగ కోసం సొంతూళ్లకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల ప్రజలు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరడంతో టోల్‌గేట్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ముఖ్యంగా హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో వాహనాలు బారులు తీరాయి. కొన్ని సమయాల్లో అర కిలోమీటరు వరకు వాహనాలు నిలిచిపోయాయి. రద్దీని తగ్గించేందుకు అధికారులు హైదరాబాద్ వైపు ఉన్న 18 టోల్ బూత్‌లకు గాను 12 తెరిచి వాహనాలను పంపించారు. ఫాస్టాగ్ విధానం అమలులో ఉన్నప్పటికీ, వాహనాల తాకిడి అధికంగా ఉండటంతో ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. దీనికి తోడు, చిట్యాల, చౌటుప్పల్ వద్ద జరుగుతున్న అండర్‌పాస్, వంతెన నిర్మాణ పనులు కూడా వాహనాల రాకపోకల వేగానికి అడ్డంకిగా మారాయి. అక్టోబర్ 22 నుంచి పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం కానుండటంతో కుటుంబసభ్యులు, ఉద్యోగులు ఒకేసారి తిరుగు ప్రయాణం కావడం రద్దీకి ప్రధాన కారణంగా తెలుస్తోంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు టోల్ ప్లాజా సిబ్బందితో పాటు పోలీసులు, హైవే సిబ్బంది రంగంలోకి దిగారు. అదనపు సిబ్బందిని నియమించి ఫాస్టాగ్ ప్రాసెసింగ్‌ను వేగవంతం చేశారు. కీలక కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసులు ఉండి వాహనాలను క్రమబద్ధీకరించారు. చిన్నపాటి జాప్యాలు మినహా ఎటువంటి పెద్ద ప్రమాదాలు జరగలేదని, ట్రాఫిక్ ప్రవాహం నిలకడగా కొనసాగిందని అధికారులు తెలిపారు. పండుగకు వెళ్లే సమయంలోనూ ఇదే తరహా రద్దీ కనిపించింది. అక్టోబర్ 17న 24 గంటల వ్యవధిలో ఈ టోల్‌ప్లాజా నుంచి సుమారు 52,000 వాహనాలు వెళ్లాయి. అంటే నిమిషానికి సగటున 36 వాహనాలు రహదారిని దాటాయి. రాత్రి వరకు రద్దీ కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రయాణ సమయాన్ని అంచనా వేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# ప్రకృతితో ఘర్షణ వద్దు.. విపత్తులను తప్పించలేం: 'అలయ్ బలయ్'లో వెంకయ్యనాయుడు

**హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన అలయ్ బలయ్ వేడుకలు**
**ప్రకృతితో మమేకమై జీవించాలని సూచించిన వెంకయ్యనాయుడు**
**రాజకీయాలకు అతీతంగా హాజరైన వివిధ పార్టీల నేతలు**
**'నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' ఇతివృత్తంతో కార్యక్రమం**
**ఐక్యతను చాటిన సాంస్కృతిక సమ్మేళనమని వక్తుల ప్రశంస**

3

# తెలుగు రాష్ట్రాలకు మళ్లీ వర్షాలు..

**బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం**
**ఏపీ, తెలంగాణలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం**
**ఆంధ్రప్రదేశ్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల హెచ్చరిక**
**తెలంగాణలో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి జల్లులు**
**ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన**

హైదరాబాద్, నేటి ప్రభాత దర్శిని

తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసింది. బంగాళాఖాతంలో అక్టోబర్ 23న (శుక్రవారం) మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు వాతావరణ శాఖ సూచనలు జారీ చేసింది. థాయ్‌లాండ్ గల్ఫ్, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఆవర్తనానికి అనుబంధంగా ఈ వ్యవస్థ బలపడుతోంది. ఇది ఉత్తర అండమాన్ సముద్రం వైపు కదిలి, ఆ తర్వాత పశ్చిమ–వాయవ్య దిశగా ప్రయాణించనుంది. దీని గమనం, తీవ్రతను బట్టి రెండు రాష్ట్రాలపై వాతావరణ ప్రభావం ఆధారపడి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

### ఆంధ్రప్రదేశ్‌లో వర్ష హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్‌పై ఈ అల్పపీడన ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. నేడు, రేపు ( 22, 23వ తేదీల్లో) కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ అమరావతి కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులు పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు తదుపరి సూచనలు అందే వరకు వేటకు వెళ్లవద్దని సూచించింది.

### తెలంగాణలో తేలికపాటి జల్లులు

ఇక తెలంగాణలోనూ పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడే కొద్దీ ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షాల సమయంలో ప్రజలు చెట్ల కింద నిలబడటం వంటివి చేయరాదని, ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు కోత కోసిన పంటలను కాపాడుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎప్పటికప్పుడు స్థానిక వాతావరణ సమాచారాన్ని అనుసరించాలని అధికారులు కోరుతున్నారు.



# ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలు.



**నేటి ప్రభాత దర్శిని బాన్సువాడ ప్రతినిధి**

బాన్సువాడ. మండలం హనుమాజీపేట లో ఆదివాసీ పోరాట యోధుడు, మన్యం వీరుడు కొమురం భీమ్ 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ”జల్, జంగల్, జమీన్” నినాదంతో నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు . జిల్లా ఆదివాసీ నాయక్ పాడ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొంకి గణేష్ మాట్లాడుతూ.. జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం, అడవి బిడ్డల ఆత్మగౌరవం కోసం నిజాం సర్కారుపై తిరుగుబాటు చేసిన మహనీయుడు కొమురం భీమ్ అని కొనియాడారు. ఆదివాసీల కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన కొమురం భీమ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. యువతకు ఆయన జీవితం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,సంజీవులు,వెంకగౌడ్, ఆదివాసీ సంఘం నాయకులు, గణేష్ కొంకి,సాయిలు,శంకర్,వార్డు సభ్యులు,యువకులు, గిరిజన పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**రెండు, మూడు రోజుల్లో బకాయిలు చెల్లించకపోతే నిబంధనల ప్రకారం ఆస్తులు, బ్యాంకు ఖాతాలు సీజ్ చేయాలి**

**డిఫాల్టర్ రైస్ మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు ఖాతాలను గుర్తించాలి**



**నేటి ప్రభాత దర్శిని పెద్దపల్లి , అక్టోబర్ 22:**

రైస్ మిల్లుల నుంచి రావాల్సిన బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి సంబంధిత రైస్ మిల్లర్లు,అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షే మాట్లాడుతూ, బకాయిలు చెల్లించని డిఫాల్టర్ రైస్ మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు ఖాతాలను గుర్తించాలని ఆదేశించారు. రెండు, మూడు రోజుల్లోగా బకాయిలు చెల్లించని పక్షంలో రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం నిబంధనలకు అనుగుణంగా సంబంధిత రైస్ మిల్లుల ఆస్తులు,బ్యాంకు ఖాతాలను సీజ్ చేయాలని స్పష్టం చేశారు.అదేవిధంగా, సంబంధిత రైస్ మిల్లర్లు, వారి కుటుంబ సభ్యుల ఆస్తుల లావాదేవీలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బకాయిల వసూళ్ల ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్,జిల్లా జిల్లా మేనేజర్ శ్రీకాంత్,డి.సి. ఓ.శ్రీమాల,ఆర్డీఓ గంగయ్య,సంబంధిత అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.

# ఏఎంసీ డైరెక్టర్ చందర్ నాయక్ కు సన్మానం

**(నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి ) ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 22 :**



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ ఏఎంసి డైరెక్టర్ గా భూక్య చంధర్ నాయక్ నియామకమైన సందర్భంగా గురువారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాలెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాలెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియార్టీని గుర్తించి పార్టీకి నిబద్ధతతో పనిచేసిన చందర్ నాయక్ నియామకం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు గడ్డం జితేందర్ గంట వెంకటేష్ గౌడ్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అందె చంద్రయ్య మహబూబ్ , మోహన్ నాయక్ జ్యోతి తదితరులు పాల్గొని చందర్ నాయక్ ను అభినందించారు

# లక్ష్యాలకు అనుగుణంగా అర్హులందరికీ బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి.

## బ్యాంకర్లకు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాలు.

## స్వయం ఉపాధికి చేయూతనివ్వాలి.. మహిళా సంఘాలకు రుణాలపై అవగాహన కల్పించాలి.



**(నేటి ప్రబాత దర్శిని ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 22 :**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ పథకాల కింద నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులందరికీ బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వ్యవసాయం, విద్య, గృహ నిర్మాణం, స్వయం ఉపాధి తదితర రంగాలకు రుణాల పంపిణీలో వంద శాతం లక్ష్యాలను సాధించాలని బ్యాంకు అధికారులకు స్పష్టం చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డీఎల్‌ఆర్‌సీ) సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వివిధ బ్యాంకుల పనితీరు, రుణాల మంజూరు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, లక్ష్యాల సాధనపై బ్యాంకుల వారీగా సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, గృహ, విద్యా రుణాలతో పాటు మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ), ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (పీఎంఎఫ్ఎంఈ), ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాల అమలు తీరును పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి అర్హులైన వారికి రుణాలు అందించి, గృహ నిర్మాణాలకు సహకరించాలని ఆదేశించారు.

**శిక్షణ పొందిన వారికి రుణాలతో చేయూత.**

ఆర్ సేథీ సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలపై కలెక్టర్ ఆరా తీశారు. వివిధ ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలకు ఉపయోగపడే నైపుణ్య శిక్షణ అందించాలని సూచించారు. ఇప్పటివరకు 13 విభాగాల్లో 314 మందికి శిక్షణ అందించిన సంస్థ ప్రతినిధులను అభినందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. శిక్షణకే పరిమితం కాకుండా, శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సంబంధిత శాఖలు, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

**మహిళా సంఘాలకు రుణాలపై అవగాహన కల్పించాలి.**

మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీపై సమీక్షించిన కలెక్టర్.. మహిళలు తీసుకునే రుణాలను ఆదాయాన్ని పెంచే స్వయం ఉపాధి కార్యక్రమాలకు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో మహిళా సంఘాలకు ప్రభుత్వ రుణ పథకాలపై అవగాహన కల్పించి, అర్హులైన వారికి రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో అర్హులైన వారికి రుణాలు అందించడంలో బ్యాంకులు చొరవ చూపాలన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాల ప్రయోజనాలను వినియోగదారులకు వివరించి, వాటిపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలకు చేరేలా బ్యాంకర్లు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం రాజీవ్ కుమార్, ఆర్‌బీఐ ఎల్‌డీఓ చేతన్ ఎం. గోరేఖర్, నాబార్డ్ డీడీఎం దిలీప్ చంద్ర, యూబీఐ బ్యాంకు అధికారి కృష్ణమాచారి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన.

**టెన్త్ ప్లస్ టు విధానంలో నూతన భవనం ఎమ్మెల్యే పోచారం ఆదేశాలతో అధికారుల పర్యటన.**







**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న టెన్ ప్లస్ టు విధానంలో భాగంగా బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ హైస్కూల్ జూనియర్ కాలేజీని విలీనం చేస్తూ తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి మంజూరు అయింది. ఈ నేపథ్యంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కాన్సెప్ట్ తో ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఒకే చోట విద్యా. అనే విధానం తో చేపట్టిన భవన నిర్మాణ పనులను పరిశీలించేందుకు అధికారులు చేరుకున్నారు బాన్సువాడ నియోజకవర్గంలో టీపీఎస్ మంజూరు కావడంతో ప్రభుత్వ సలహాదారులు మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించారు స్వయంగా పోచారం అధికారులకు స్థలం చూయించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ఏరువాలా కృష్ణారెడ్డి కౌన్సిలర్ మహమ్మద్ ఖాళి కోఆప్షన్ సభ్యురాలు సుల్తానాగౌస్ టిపిఎస్ డిపార్ట్మెంట్ నుంచి ఈ ఈ రవీందర్ సుబ్బారావు నరహరి తదితరులు పాల్గొన్నారు త్వరలోనే త్వరలోనే భవన నిర్మాణ పనులు ప్రారంభమైతాయని అధికారులు తెలిపారు.

# ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు కొమురం భీమ్ జీవితం స్ఫూర్తిదాయకం.

## తెలంగాణ భవన్‌లో కొమురం భీమ్ జయంతి వేడుకలు.



**(నేటి ప్రబాత దర్శిని ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 22 :**

ఆదివాసీల హక్కుల సాధన కోసం ‘జల్, జంగల్, జమీన్’ నినాదంతో పోరాడిన విప్లవ వీరుడు కొమురం భీమ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగన్న అన్నారు. కొమురం భీమ్ జయంతిని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. నాఫ్కప్ చైర్మన్ కొండూరు రవీందర్ రావుతో కలిసి కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం.**

ఈ సందర్భంగా తోట ఆగన్న మాట్లాడుతూ కొమురం భీమ్ ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. భూమి, అడవి, నీటిపై ఆదివాసీలకు హక్కులు ఉండాలనే లక్ష్యంతో ఆయన సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి, తన ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన కొమురం భీమ్ జీవితం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. ఆయన త్యాగం, ధైర్యం, పోరాట పటిమ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతాయని పేర్కొన్నారు. కొమురం భీమ్ ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసీల హక్కుల పరిరక్షణకు, వారి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**పలువురు నాయకుల నివాళులు.**

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బూర బాలు, మొగిలి నాగరాజు, ఎల్లారెడ్డిపేట మండల సెస్ డైరెక్టర్ వరస కృష్ణహరి, ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, తంగళ్లపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గజాబింకర్ రాజన్న, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, అమర్ రావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొని కొమురం భీమ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

# అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టుల పరీక్షలు

**నేటి ప్రభాత దర్శని సిద్దిపేట అక్టోబర్ 22**

ఈనెల 24 మరియు 26వ తేదీలలో టీజీపీఎస్సీ వారు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్–××), అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ పోస్టుల పరీక్షల సందర్భంగా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (దీచీూా), 2023లోని సెక్షన్ 163 అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కే.హైమావతి ఒక ప్రకటన తెలిపారు.జిల్లాలో 24-10-2026: అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్–××) పరీక్ష, 26-10-2026: అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పరీక్ష కంప్యూటర్ ఆధారితంగా నిర్వహించడం జరుగుతుందని. ఈ పరీక్షల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలను కాపాడేందుకు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (దీచీూా), 2023లోని సెక్షన్ 163ను అమలు చేసి పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ఈ నిబంధనలు అమలు చేయడం జరుగుతుందని పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒకచోట గుమిగూడడం నిషేధమని, కర్రలు, కత్తులు, ఆయుధాలు, లాఠీలు మరియు ఇతర హానికరమైన ఆయుధాలు లేదా వస్తువులను తీసుకురావడం నిషేధమన్నారు. ఈ ఆంక్షలు 24-10-2026, 26-10-2026 తేదీల్లో ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు లేదా పరీక్ష పూర్తయ్యే వరకు అమల్లో ఉంటాయని, పరీక్షా కేంద్రాల నుంచి 200 మీటర్ల పరిధిలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలు, ఇంటర్నెట్ కేంద్రాలు, సైబర్ కేఫ్‌లు తదితరాలను పరీక్ష జరిగే సమయంలో మూసివేసి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని ఆ ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలిపారు..



# ఆది శ్రీనివాస్‌ను కలిసి దసరా శు భాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.



**(నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి ) ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 22**

విజయదశమి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, అగ్రహారం సర్పంచ్ మామిళ్ళకిషన్ గంట వెంకటేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి ఉప్పుల రవి మల్లేశం వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా ప్రతినిధి మేడిపల్లి రాజశేఖర్ తదితరులు ఆది శ్రీనివాస్‌ను కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు నింపాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పండుగలు ప్రజల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తూ పరస్పర ఆప్యాయతలను చాటుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పండగ సాయన్న జయంతి వేడుకలు



**నేటి ప్రభాత దర్శిని సిద్దిపేట 22 అక్టోబర్ 2026**

పండగ సాయన్న బహుజనులపై ఏ వర్గాలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయో గుర్తించి దాన్ని ఎదుర్కొనటానికి జ్ఞానమనే చదువు కావాలని,బహుజన వర్గాలు చదువుకోవాలన్న సందేశం ఇచ్చాడనీ జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజుమ్మ తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పండగ సాయన్న జయంతి వేడుకలకు జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ..పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడు.ఆధిపత్య శక్తులపై యుద్ధం చేసే క్రమంలో ప్రజలను చైతన్యపరచాడు. బహుజనులపై ఏ వర్గాలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయో గుర్తించి దాన్ని ఎదుర్కొనటానికి జ్ఞానమనే చదువు కావాలని చదువుకున్నాడు. బహుజన వర్గాలు చదువుకోవాలన్న సందేశం ఇచ్చాడనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ సయ్యద్ రఫిక్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఏవో రాజ్ కుమార్, ముదిరాజ్ ప్రముఖులు జంగిటి కనకరాజు, యమధర్మ, తోట్ల పరుశు రాములు, గాద్చర్ల సతీష్, రామకృష్ణ, తుపాకుల బాలరంగం, చింతమడక రాజన్న శ్రీహరి, గుర్రాల శ్రీహరి, సత్యనారాయణ, కొంతం శ్రవణ్, గాద్చర్ల నాగరాజు మరియు ఇతర ముదిరాజ్ ప్రముఖులు పాల్గొన్నారు.

# పండగ సాయన్న జయంతి వేడుకలు



**నేటి ప్రభాత దర్శిని పెగడపల్లి 22 అక్టోబర్**

పెగడపల్లి మండల కేంద్రంలో పండుగ సాయన్న జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు పండగ సాయన్న బహుజనులపై ఏ వర్గాలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయో గుర్తించి దాన్ని ఎదుర్కొనటానికి జ్ఞానమనే చదువు కావాలని,బహుజన వర్గాలు చదువుకోవాలన్న సందేశం ఇచ్చాడనీ మడిగల తిరుపతి అన్నారు.గురువారం అంబేద్కర్ కూడలి వద్ద ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పండుగ సాయన్న జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు మడిగెల తిరుపతి మాట్లాడుతూ పండుగ సాయన్న చేసిన సేవలు ఎనలేనివని 174 సంవత్సరాల క్రితమే ముదిరాజ్లలో తెలివైన వీరుడు పండుగ సాయన్న ధైర్యానికి ప్రతీకగా నిలిచాడని సాయన్న చేసిన సాహసోపేతమైన పనులు వల్లే అప్పటి నుండి ఇప్పటికీ ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిందని అలాగే ఇంత పెద్ద మొత్తంలో ముదిరాజ్ కులస్తులు పండుగ సాయన్న జయంతి వేడుకలో పాల్గొనడం ముదిరాజ్ బిడ్డల ఔన్నత్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు..పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడు.ఆధిపత్య శక్తులపై యుద్ధం చేసే క్రమంలో ప్రజలను చైతన్యపరచాడు. బహుజనులపై ఏ వర్గాలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయో గుర్తించి దాన్ని ఎదుర్కొనటానికి జ్ఞానమనే చదువు కావాలని చదువుకున్నాడు. బహుజన వర్గాలు చదువుకోవాలన్న సందేశం ఇచ్చాడనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నుండి ముదిరాజ్ ప్రముఖులు పాల్గొన్నారు

# విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**




**నేటి ప్రభాత దర్శిని జగిత్యాల అక్టోబర్ 22**

జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఈరోజు కథలపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు.అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ..... ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. ప్రజలకు భద్రతాభావం కల్పించడంలో విజిబుల్ పోలీసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని కావున సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు.రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ, కేవైసీ, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ల వాహనాల వినియోగం, మోడిఫైడ్ సైలెన్సర్ల పై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని తెలిపారు.ఎస్పి వెంట ఎస్.ఐ రవి కిరణ్ మరియు సిబ్బంది ఉన్నారు.

# యూపీహెచ్‌సీ మోతాజ్ ఖానాలో ఎల్‌సీడీసీ కార్యక్రమం ప్రారంభం




**నేటి ప్రభాత దర్శనీ కరీంనగర్ అక్టోబర్ 22**

కరీంనగర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజగోపాల్ రావు ఆధ్వర్యంలో, యూపీహెచ్‌సీ మోతాజ్ ఖానాలో కుష్టు వ్యాధి గుర్తింపు ప్రచార కార్యక్రమం (ావజూతీశీంఎ ఝుంవ ఐవ్‌వవ్‌ఆశీఅ ఝుఎజూఖఅస్త్రఅ -- ాజఐజ) ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజగోపాల్ రావు సిబ్బంది సమక్షంలో కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రజల్లో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు వ్యాధి లక్షణాలను ముందస్తుగా గుర్తించడం, అనుమానిత కేసులను గుర్తించి తగిన వైద్య చికిత్స అందించడం ఈ ప్రచారం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమం 22-10-2026 నుండి 04-11-2026 వరకు 14 రోజుల పాటు నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించి, అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వైద్య పరీక్షలకు సూచిస్తారు.కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి, పూర్తిస్థాయిలో చికిత్స పొందడం ద్వారా వైకల్యాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు. కుష్టు వ్యాధి పట్ల అపోహలు, వివక్ష విడనాడి, లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇమ్రాన్ ఖాన్ వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతితో ఘర్షణ వద్దు.. విపత్తులను తప్పించలేం: 'అలయ్ బలయ్'లో వెంకయ్యనాయుడు

**హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన అలయ్ బలయ్ వేడుకలు**

**ప్రకృతితో మమేకమై జీవించాలని సూచించిన వెంకయ్యనాయుడు**

**రాజకీయాలకు అతీతంగా హాజరైన వివిధ పార్టీల నేతలు**

**'నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' ఇతివృత్తంతో కార్యక్రమం**

**ఐక్యతను చాటిన సాంస్కృతిక సమ్మేళనమని వక్తుల ప్రశంస**

**హైదరాబాద్, నేటి ప్రభాత దర్శిని**

ప్రకృతితో సామరస్యంగా జీవించడం అత్యంత ఆవశ్యకమని, ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప వేదిక 'అలయ్ బలయ్' అని ఆయన కొనియాడారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సారథ్యంలో ఈ సాంస్కృతిక సమ్మేళనం జరుగుతోంది. ఈ వేడుకలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం సహా పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సమైక్యతను చాటారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, లౌకిక దేశంలో ఏ మతాన్ని, పండుగను తక్కువ చేసి చూడకూడదని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' సాధనను దేశ ప్రజలందరూ తమ ఉమ్మడి జాతీయ లక్ష్యంగా మలుచుకోవాలని బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అలయ్ బలయ్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి తెలిపారు. 'నషా ముక్త్ భారత్ – వికసిత్ భారత్' (మత్తుపదార్థాల రహిత – అభివృద్ధి చెందిన భారతదేశం) అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహూతులను అలరించాయి.

# వెట్టి చాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**వెట్టి చాకిరి నిర్మూలనపై వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**ఖమ్మం కలెక్టరేట్ నందు అసంఘటిత రంగ కార్మికులకు అవగాహన కల్పించే**

**ప్రచార రథం జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**నేటి ప్రభాత దర్శిని ఖమ్మం, అక్టోబర్ 22**

సమాజంలో అనాదిగా కొనసాగుతున్న వెట్టి చాకిరి, బానిసత్వం వంటి దురాచారాలను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ పిలుపునిచ్చారు. వెట్టి చాకిరి నిర్మూలనపై కార్మిక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్‌ను గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం అసంఘటిత రంగ కార్మికులకు వెట్టి చాకిరి నిర్మూలన, కార్మిక హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, వెట్టి చాకిరి అనేది మానవ హక్కులకు, వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించే అమానవీయ విధానమని, సమాజంలో ప్రతి ఒక్కరికీ గౌరవప్రదంగా జీవించే హక్కు ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్మికులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా బలవంతంగా పనులు చేయించడం, శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వకుండా పనిచేయించుకోవడం వంటి అన్యాయాలకు పాల్పడితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వెట్టి చాకిరి నిర్మూలనకు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రచార కార్యక్రమం ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు వెట్టి చాకిరి నిర్మూలన, కార్మికుల హక్కులు, అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలపై అవగాహన కల్పించనున్నారు. ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు, క్వారీలతో పాటు వెట్టిచాకిరీ చోటుచేసుకునే అవకాశం ఉన్న ఇతర పని ప్రదేశాల్లోని అసంఘటిత, ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న కార్మికరంగాలపై ఈ ప్రచారం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని, సమాజంలో వెట్టి చాకిరికి తావులేకుండా, ప్రతి కార్మికుడు స్వేచ్ఛగా, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎం. కోటేశ్వరులు, జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ పి. కృష్ణవేణి, సహాయ కార్మిక అధికారి ఓ. రమేష్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఊఉఖ) భాస్కర్, జిల్లా బాలల సంక్షేమ కమిటీ (జఔజ) సభ్యులు లక్ష్మయ్య, ఎఐడి ఎన్జీఓ శ్రీనివాస్, గజ్వేల్ కళాబృందానికి చెందిన వంశీ, రాధా, ప్రతాప్, వేణు, లత, సునీల్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

**అన్యాయాన్ని ఎదిరించి పేదలకు అండగా నిలిచిన పండుగ సాయన్న**

**ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**నేటి ప్రభాత దర్శిని జనగామ అక్టోబర్ 22**



పండుగ సాయన్న తన కాలంలో సామాజిక అసమానతలను, దోపిడీని ఎదిరించి పేదలకు అండగా నిలిచిన యోధుడు అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పండుగ సాయన్న 174వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పండుగ సాయన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పండుగ సాయన్న దానధర్మాలు చేసిన ప్రజానాయకుడిగా, ప్రజలను దోచుకుంటున్న దొరలు, దేశ్‌ముఖ్‌ల ఆస్తులను పేదలకు పంచిన ఉన్నత వ్యక్తిగా పేరు పొందారని పేర్కొన్నారు. అలాగే అన్యాయాన్ని ప్రశ్నించి, అణగారిన వర్గాలకు అండగా నిలిచారని తెలిపారు. అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, జిల్లా అధికారులు అందరూ పాల్గొని, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహారావు, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నీలం గట్టయ్య, ఉపాధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శి సదానందం, ఫిషరీస్ ప్రమోటర్ రాజు, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, కల్నల్ భిక్షపతి, జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశం, ఆర్య కుల క్షత్రియ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కేజికేఎస్ జిల్లా కార్యదర్శి వెంకట మల్లయ్య, టికేవిఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అభినాష్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, నాయకులు, సభ్యులు, జిల్లా అధికారులు, ఐడీఓసీ సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందించాలి





**జిల్లా అభివృద్ధి కోసం స్పష్టమైన లక్ష్యాలతో పనిచేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్**

**ఆరు నెలల్లో స్వల్పకాలిక లక్ష్యాలు 100 శాతం పూర్తి చేయాలి**

**విద్య, వైద్యం, నైపుణ్య శిక్షణ, పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి**

**మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెంచాలి**

**అన్ని శాఖల అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించి పలు సూచనలు చేసిన కలెక్టర్**

**నేటి ప్రభాత దర్శిని ఖమ్మం, అక్టోబర్- 22:**

జిల్లా అభివృద్ధి కోసం అన్ని శాఖలు స్పష్టమైన లక్ష్యాలతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత శాఖల అధికారులు ఇప్పటికే రూపొందించిన జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ ప్రణాళికలను వివరించగా, వాటిని పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ ప్రతి శాఖ స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలని తెలిపారు. స్వల్పకాలిక లక్ష్యాలను ఆరు నెలల్లోగా వంద శాతం సాధించేలా, మధ్యకాలిక లక్ష్యాలను ఆరు నుంచి పన్నెండు నెలల్లో, దీర్ఘకాలిక లక్ష్యాలను పన్నెండు నుంచి ఇరవై నాలుగు నెలల్లో సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి నెలా లక్ష్యాల సాధనలో పురోగతిని సమీక్షించాలని, నిర్దేశిత నమూనాలో పూర్తి వివరాలతో ప్రణాళికలను సవరించి తిరిగి సమర్పించాలని ఆదేశించారు. అత్యంత ముఖ్యమైన పనులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల ప్రణాళికలకు ప్రాథమిక కార్యాచరణ నమూనా సిద్ధమైన తర్వాత ప్రతి రంగానికి అవసరమైన కన్సల్టెన్సీ సేవలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

**వైద్య సేవలు మెరుగుపడాలి:**

జిల్లాలో శిశు మరణాల రేటు (×వీ=), మాతృ మరణాల రేటు (వీవీ=) తగ్గించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. గర్భిణుల నమోదు వంద శాతం పూర్తి చేయడంతో పాటు ప్రసవాల వివరాలు, గర్భిణుల ఆరోగ్య పరిస్థితి, టీకాల కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల మెరుగుదలకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇప్పటికే అమలులో ఉన్న విధానాలను క్షేత్రస్థాయిలో ఎలా పర్యవేక్షిస్తున్నారో నిర్దేశిత నమూనాలో వివరాలు సమర్పించాలని తెలిపారు. సిజేరియన్ ప్రసవాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, పీసీపీఎన్‌డీటీ (ౡజూచీఱ) చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని సూచించారు. పిల్లల్లో తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థ పోషకాహార లోపం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లో పిల్లల్లో పోషకాహార లోపానికి గల కారణాలను గుర్తించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ప్రతి అంశంపై లక్ష్యాలు, అమలు విధానం, పర్యవేక్షణ వివరాలను నిర్దేశిత నమూనాలో సమర్పించాలని ఆదేశించారు.

**పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి:**

ప్రతి పాఠశాల ప్రస్తుత రేటింగ్‌ను పరిగణనలోకి తీసుకొని విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను మెరుగుపరచాలని తెలిపారు. పాఠశాలల వారీగా సాధించాల్సిన లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించి, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

**యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు పెంచాలి:**

యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ యూనివర్సిటీ, వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పరిశ్రమలు, మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న నైపుణ్యాల డిమాండ్‌కు అనుగుణంగా శిక్షణ కోర్సులు రూపొందించాలని సూచించారు. నైపుణ్య శిక్షణ కార్యక్రమాల్లో ఎక్కువ మంది యువత పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, శిక్షణ పొందుతున్న యువత వివరాలు, శిక్షణ పురోగతి, సాధించిన ఫలితాలపై ప్రత్యేక రికార్డు నిర్వహించాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**వసతి విద్యాసంస్థల్లో త్రాగునీటి పరిస్థితిపై వారంలో నివేదిక ఇవ్వాలి:**

జిల్లాలోని అన్ని వసతి విద్యాసంస్థల్లో త్రాగునీటి సదుపాయాల పరిస్థితిని వచ్చే వారం రోజుల్లోగా సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పరిశ్రమలు, మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి:**

జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులు, ఉత్పత్తులు, పారిశ్రామిక అవకాశాలను పరిగణనలోకి తీసుకొని పరిశ్రమల అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. పెద్ద, మెగా పరిశ్రమల స్థాపనకు అవకాశాలను గుర్తించడంతో పాటు చిన్న, మధ్య తరహా పరిశ్రమల పరిధిలో వ్యవసాయ ఆధారిత ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో మిర్చి ఉత్పత్తి అధికంగా ఉన్నప్పటికీ, దానికి అనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లు తక్కువగా ఉన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మిర్చి ప్రాసెసింగ్‌తో పాటు ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రతిపాదిత ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా ఎంతమందికి ఉపాధి లభిస్తుంది, ఎంత ఆర్థిక విలువ సృష్టించ వచ్చు అనే వివరాలతో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సమర్పించాలని ఆదేశించారు. ꠰ప్రభుత్వ కార్యాలయాల్లో ఆన్‌లైన్ సేవలు పెంచాలి:꠰ప్రభుత్వ కార్యాలయాల్లో హాజరు సహా సంబంధిత పరిపాలనా ప్రక్రియలను ఆన్‌లైన్‌లో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ శాఖల పనితీరు, లక్ష్యాల సాధన, సేవల పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు డ్యాష్‌బోర్డు అభివృద్ధి చేయాలని తెలిపారు. దీనికి అవసరమైన సమాచారాన్ని ముందుగానే గుర్తించి, సంబంధిత శాఖల నుంచి వివరాల సేకరణకు తగిన విధానం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**పట్టణాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి:**

పట్టణ ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాల పనితీరు మెరుగుపరచడంతో పాటు త్రాగునీటి సరఫరా, ఫుట్‌పాత్‌లు, పారిశుధ్య సదుపాయాలను మెరుగు పరచాలని కలెక్టర్ తెలిపారు. పట్టణాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమగ్ర పట్టణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జనాభా పెరుగుదల, పట్టణాలు, నగరాల విస్తరణ, కొత్త కాలనీల ఏర్పాటు, భవన నిర్మాణాల అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేపట్టాలని ఆదేశించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందించాలి:**

ప్రతి ప్రభుత్వ కార్యాలయం నుంచి ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. వివిధ సేవల కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తగ్గించి, సేవలను వేగంగా అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి సేవకు సంబంధించి తీసుకునే సమయం, సేవల పంపిణీలో మెరుగుదల వంటి అంశాలపై స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకోవాలని సూచించారు. అన్ని శాఖలు తమ ప్రణాళికలను సూచనలకు అనుగుణంగా సవరించి, నిర్దేశిత నమూనాలో తిరిగి సమర్పించాలని ఆదేశించారు. ప్రతి నెలా లక్ష్యాల సాధనను సమీక్షిస్తూ, జిల్లా అభివృద్ధి ప్రణాళికలను ఫలితాల ఆధారంగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సిపిఓ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎల్నినో పరిస్థితులపై అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**నేటి ప్రభాత దర్శిని జగిత్యాల అక్టోబర్ 22**

జగిత్యాల జిల్లాలో ఎల్నినో పరిస్థితులపై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన లో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ తో కలిసి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ ప్రసూనాంబతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు జిల్లాలోని ప్రస్తుత పరిస్థితులు, ఆయా శాఖల పనితీరు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణకు సంబంధించిన వివరాలను సమావేశంలో వివరించారు. ఈ సందర్భముగా వ్యవసాయం, ఉద్యానవన పంటలు, సాగునీరు, భూగర్భ జలాలు, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై సమీక్షించారు. ఎల్నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులను ముందుగానే అంచనా వేస్తూ, ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సమావేశంలో దిశానిర్దేశం చేశారు.

